01 page 26.qxd:01 page 26.qxd  01/01/01  9:29 AM  Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
26 డిసెంబర్, 2024    గురువారం    పేజీలు 4

# ఆలూరు అభివృద్ధికి కృషి చేయాలి..!



**- ఎంపి నాగరాజును కలిసిన.. వైకుంఠం దంపతులు**

**ఆలూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**

వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగారాజును కలిసి విన్నవించినట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, టిడిపి మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతిలు తెలిపారు. బుధవారం కర్నూలులో ఎంపి కార్యాలయం నందు ఎంపి బస్తిపాటి నాగ రాజుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వైకుంఠం దంపతులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న.. జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**- ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**పెద్దకడుబూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**

క్రైస్తవ సోదరులు బుధవారం పెద్దకడుబూరు మండలంలో ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సిఎస్ఐ, ఆర్‌సిఎం చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వంపై క్రీస్తు ఆశీస్సులు ఉండి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని మంచిగా పరిపాలించేలా ప్రార్థించాలని కోరారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ మనోహర్ బాబు, ఫాదర్ సంజీవ్‌కుమార్‌లతో కలిసి కేక్‌కట్ చేశారు. అలాగే మండలంలో హెచ్ మురవని, కంబలదిన్నె, జాలవాడి, కల్లుకుంట, చిన్నతుంబళం, బస లదొడ్డి తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏసేపు, దశరథరాముడు, మీసేవ అంజినేయులు తదితర టిడిపి నాయకులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా.. క్రిస్మస్ వేడుకలు..!

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రైస్తవ సోదరుల సందడే సందడి
- నాయకులు, ప్రముఖుల క్రిస్మస్ శుభాకాంక్షలు



**కర్నూలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలోని వేలాదిగా ఉన్న చర్చిలలో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకున్నారు. అదే క్రమంలో చర్చిల వద్ద కోలాహలంగా సందడిగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా నాయకులు ప్రముఖులు ఆయా ప్రాంతాలలోని ప్రార్థనలో పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు జన్మించడం మానవాళికి పర్వదినమని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి పేర్కొన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బీసీసీ నాయకులు మురళీకృష్ణ సైతం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు అదే క్రమంలో కూటమి నాయకులు పలువురు శాసనసభ్యులు ఆయా ప్రాంతాల్లోని క్రిస్మస్ ప్రార్థనలో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... క్రీస్తు జన్మించిన రోజు ప్రపంచానికి పండుగ దినమని అన్నారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసు అయిన జయించవచ్చుని, తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ. సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యమని అన్నారు. ప్రేమ, కరుణ, సహనం, త్యాగం, గుణాలు అలవాటు చేసుకుని జీవితాన్ని










శాంతిమయం చేసుకోవాలని ఆయన కోరారు. సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మించిన రోజు ప్రపంచానికి పండుగ రోజు అని పేర్కొన్నారు. క్రీస్తు మార్గాన్ని అనుసరించే వారందరికీ ప్రేమ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రేమ కరుణ శాంతికి ప్రతిరూపమే క్రిస్మస్

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

ప్రేమ కరుణ శాంతికి ప్రతిరూపమే క్రిస్మస్ పండుగ అని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను బుధవారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అల్లూరు, నందికొట్కూరుతో పాటు పలు గ్రామాల్లోని చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయసూర్య మాట్లాడుతూ ప్రేమను పంచి పగను తొలగించి క్రీస్తుసూక్తిని పాటించాలన్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చి, ఏబిఎం పాలెం చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. సిఎస్ఐ చర్చిలో డీనరీ చైర్మన్ రెవ శామ్యూల్ రత్నరాజ్ ప్రసంగించారు. సిఎస్ఐ చర్చిలో జరిగిన కార్యక్రమాల్లో మోహన్‌రాజ్ గాంధీ, కార్యదర్శి జాన్ క్రిసోస్టం, కోశాధికారి లింగ ం జయచంద్ర బాబు, స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ తార రత్నరాజ్, వైస్ ప్రెసిడెంట్ విజయకుమారి, కార్యదర్శి దేవకుమారి, కౌన్సిల్ సభ్యులు అమల్‌రాజ్, పెయ్యాల ఫ్రాన్సిస్, శ్రీకాంత్, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతి వేడుకలకు.. ఏర్పాట్లు



**బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ సమీపంలో ఉన్న చెంచులక్ష్మిసమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు ఈనెల 26వ తేది గురువారం స్వాతి వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, నిర్మాణ కర్త, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వహిందు పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పావన నరసింహమూర్తి మాట్లాడుతూ**

**బనగానపల్లె, డిసెంబర్25, ప్రభాతవార్త:**

ఈ దేవస్థానం నందు ఆగస్టు 11వ తేది శ్రావణమాసం నవనం సింహులు, నవగ్రహాలుప్రతిష్ట చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నవనరసింహ నవగ్రహాలు ఇక్కడ రెండవదని మొదటిది ఆళ్లగడ్డ నరసింహస్వామి అహోబిలం యోగానందం దగ్గర ఉందని తెలిపారు. బనగానపల్లె పట్టణం మండలంలోని చుట్టుపక్కల గ్రామాలవారు అహోబిలంకు పోనివారు ఇక్కడ తిరిగినచో అహోబిలంలో తిరిగినట్లేనని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని తెలియజేశారు. గర్భగుడిలో చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామిని ప్రతిష్టించిందని అదికాక పుట్టుశిల, స్వయంభు శివలింగం, పుట్ట, నాగులు, శ్రీకృష్ణులు, నంది, బ్రహ్మంగారు, నవనరసింహులు, నవగ్రహాలు, శిల్పలు ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. ఈ నెల 26వ తేది గురువారం స్వాతి వేడుకలకు మండలంలోనే భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు, నంద్యాల జిల్లా గోస్పాడు మండలానికి చెందిన శ్రీ గద్దం ఈశ్వరయ్య అన్నప్రసాద వితరణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వామివారిని దర్శించుకుని స్వామివారి సేవలో పాత్రులు కావాలని ఆయన తెలిపారు.

# ఆదమరిస్తే.. అంతే సంగతులు..!

- ప్రమాదకరంగా మాధవరం, కల్లుదేవ కుంట రోడ్డు
- గతంలో వర్షానికి కోసుకుపోయిన రోడ్డు
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- కన్నెత్తి చూడని ఆర్‌అండ్‌బి అధికారులు





**మంత్రాలయం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాధవరం, కల్లుదేవకుంట రోడ్డు ప్రమాదక రంగా మారింది. సుమారు 10కి.మీ ఉన్న ఈరోడ్డుపై ప్రయాణికులు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సూగూరు గ్రామంనుండి కల్లుదేవకుంటకు వెళ్ళే రోడ్డుమాత్రం చాలా అధ్వాన్నంగా తయారయ్యింది. రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలు ఉన్నాయి. సూగూరు వంక సమీపంలో అదేవిధంగా కల్లుదేవకుంట గ్రామ సమీపంలో ఉన్న వంకవద్ద రోడ్డు కోసుకుపోవడంతో పెద్దగుంతలు ఏర్పడ్డాయి. గతంలో ఈగుంతల్లో పడి చాలామంది ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ఈరోడ్డుపై ఎక్కువగా వగరూరు, వి. తిమ్మాపురం, చిలకలడోణ, కల్లుదేవకుంట, సూ గూరు, మాధవరం తదితర గ్రామాల ప్రజలు ఎమ్మిగనూరు, ఆదోని, రాయచూరు తదితర పట్టణాలకు ప్రతినిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు. పెద్దపెద్ద లారీలుసైతం ఈరోడ్డుపై వస్తూ ఉంటాయి. ఈరోడ్డుపై ప్రయాణించినప్పుడు ఆదమరిస్తే అంతే సంగతులు అంటూ ప్రయాణికులు వాపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆదేశాల మేరకు రోడ్డుపై గతుకులకు తారుతో అతుకులు వేస్తున్నారు. అయితే ఇదేరోడ్డు కోతకుగురై ప్రమాకరంగా కనిపిస్తున్నా కూడా ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం మంత్రాలయం మండలానికి ఆర్‌అండ్‌బి ఏఈ ఎవరోకూడా ప్రజలకు తెలియడంలేదు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కోతకుగురైన రోడ్డుకు మరమ్మతులు చేయించి ప్రయాణికుల విలువైన ప్రాణాలను కాపాడాలని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఆలూరు మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఆలూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**

ఆలూరు మండలంలోని ఆయా గ్రామాల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలూరు సిఎస్ఐ చర్చిలో డివిజనల్ చైర్మన్ డానియేలు, ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్ జ్ఞానప్రకాష్, మొలగవల్లి కొట్టాల గ్రామంలోని సిఎస్ఐ చర్చిల్లో రెవరెండ్ కుమార్ సౌజన్య క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మించిన ఈ దినం అందరికి శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దేవదానం, సుకుమార్, విజయ్, రాజశేఖర్, ఎం కొట్టాల సంఘం పెద్దలు ఆశీర్వాదం, దానప్ప తదితరులున్నారు.




## ఏసు క్రీస్తు మార్గం.. ఎంతో పవిత్రమైనది



**నంద్యాల, డిశంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుదవారము తెల్లవారుజామునుండి క్రైస్తవ సోదరులు, సోదరిమనులు చర్చిల నందు ప్రార్థనలో పాల్గొన్నారు. తెల్లవారుజాము 3గంటల నుండి 6గంటల వరకు ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరము ప్రతి క్రైస్తవుని ఇంటి వద్దకు ఏసు సువార్తను ప్రకటిస్తు శిలువను ఎత్తుకుని శుభ వాఖ్యము బోదించారు. అనందులో బాగంగా నంద్యాల పట్టణంలో న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ క్రైస్తవులకు శుబాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సులరు దేవరపాటి



రవికుమారు ఏర్పాట్లు చేసిన అత్మీయవిందులో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్బను మంత్రిని సన్మానించారు. అనపంతరము అక్కడ ఏర్పాటు చేసిన విందులో మంత్రి పాల్గొన్నారు



## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి



**- యూత్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధులు**

**బనగానపల్లె, డిసెంబర్25, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో యూత్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీయుడబ్ల్యుజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు మదార్, బనగానపల్లె మండలం రెడ్‌క్రాస్ కన్వీనర్ సైపుల్లా ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ బనగానపల్లె ఏరియా ప్రభుత్వాసుపత్రిలో ప్రమాదాలబారిన పడినవారికి, గర్భిణీలకు రక్తం అందుబాటులో లేకపోవడంతో బనగానపల్లెకు చెందిన యూత్ బ్లడ్ గ్రూప్ దాదాపీర్, సాధక్, వలి ప్రతినిధులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి ప్రభుత్వాసుపత్రికి 40కి పైగా యూనిట్స్ బ్లడ్‌ను సేకరించి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌కు అందజేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధులు దాదాపీర్, సాధక్‌వలి, హరి మరియు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

02 page 26.qxd:02 page 26.qxd 01/01/01 9:28 AM Page 1



## పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలకు హాజరుకండి

– జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు

– నేడు వెల్దుర్తి తెదేపా కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలు..



**వెల్దుర్తి, డిసెంబర్25, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రధాత కెఇ శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలను ఈనెల 26న వెల్దుర్తిలోని తెదేపా కార్యాలయంలో నిర్వహిస్తున్నామని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ పుట్టినరోజు వేడుకలకు మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. తమ అభిమాన నేత పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమాలు చేసు ్తన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు యం. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబాన్ని.. ఆదుకున్న మిత్రులు

– మిత్రుని కుటుంబానికి చేయూతనందించిన 1988-89 బ్యాచ్ పూర్వపువిద్యార్థులు..



**వెల్దుర్తి, డిసెంబర్25, ప్రభాతవార్త**

వెల్దుర్తి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 1988-89వ బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థుల్లో ఒకరైన వెల్ద్దుర్ది పట్టణానికి చెందిన సుధాకర్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న పూర్వపువిద్యార్థులు తమతో పాటు చదువుకొని హఠాన్మరణం చెందిన మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవాలని చర్చించుకున్నారు. పట్టణంలోని అతని ఇంటికి బుధవారం వారు వెళ్లి సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. అతని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలపాలని సూచించారు. తమ వంతుగా పూర్వపువిద్యార్థులు ఆ కుటుంబానికి నగదు రూ.10వేల రుపాయలు ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ బ్యాచ్‌కు చెందిన పూర్వపువిద్యార్థులు ఒక గ్రూపును ఏర్పాటుచేసుకొని ఇలా తమతో చదువుకున్న మిత్రులు ఇబ్బందులు పడుతుంటే తెలుసుకొని తమ వంతుగా సహాయ సహాకారాలు అందిస్తూ వస్తున్నారు. వీరిని పలువురు అభినందించారు. వీరిని ఆదర్శంగా ప్రతి ఒక్కరు తీసుకొని మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, షేక్షావలి, పరమేష్‌యాదవ్ , పామయ్యయాదవ్, అరుణ, శ్యామల, యాగంటిపల్లె కుమార్, హుస్సేనయ్య, బషీర్‌అహ్మద్, తిమ్మప్ప, మాబు, రామనాయుడు, విల్సన్, మల్లిఖార్జునరెడ్డి, ములకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

– ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభోదయం




**వెల్దుర్తి, డిసెంబర్25, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో ఏసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని క్రిస్‌మస్ పండుగను బుధవారం నాడు క్రైస్తవసోదరులు ఘనంగా జరుపుకున్నారు. వెల్దుర్తి పట్టణంలోని ఎస్సీకాలనీ ఎబిఎం చర్చిలో , వీరన్నగట్టు ప్రాంతంలో, విద్యానగర్, రైల్వేకాలనీ, ఐజినగర్, ప్రభుత్వవైద్యశాల సమీపంలో ఉన్న చర్చీలలో మతగురువులు (ఫాస్టర్‌లు) ప్రత్యేకప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా చర్చీలను విద్యుత్‌దీపాలతో రంగు రంగులతో అలంకరించారు. క్రైస్తవసోదరులు శాంటాక్లాజ్ బొమ్మలు ఉంచి క్రిస్‌మస్ చెట్లను పెట్టి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. బైబిల్ పఠనం చేసిన అనంతరం గురువులు మాట్లాడుతూ మానవుని పట్ల దేవుని ప్రేమకు ప్రతిరూపం యేసు అన్నారు. యేసు లోకరక్షకుడన్నారు. ఆయన పుట్టిన దినాన్ని క్రైస్తవసోదరులు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభోదయం అన్నారు. అనంతరం చర్చీలలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఇబ్బందుల్లో ఉన్న సాటివారికి సహాయం చేయాలని భక్తులకు వారు ఉపదేశించారు. ఫాస్టర్లు క్రిస్‌మస్ పండుగ, క్రీస్తుపుట్టుక గురించి వివరించారు. ఈ కార క్రమంలో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలోని ఎబిఎం చర్చిలో ఫాస్టర్ ఇమ్మానియేలు క్రిస్‌మస్ సందర్భంగా ఏసుక్రీస్తు గురించి క్రైస్తవసోదరులకు వివరించారు. అల్లుగుండు, రామళ్లకోట, కలుగోట్ల, సూదేపల్లి, రత్నాపల్లి, ఎస్. బోయినపల్లి, నర్సాపురం, క్రిష్ణాపురం తదితర గ్రామాల్లోని చర్చిల యందు క్రైస్తవసోదరులు కుటుంబసమేతంగా హాజరై ప్రత్యేకప్రార్ధనలు చేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**హొళగుంద, డిసెంబరు 25, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందతో పాటు గజ్జహళ్లి, వందవాగిలి, హెబ్బటం, వన్నూరు క్యాంపు తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా హొళగుందలోని పెనుయేలు ప్రార్థన మందిరంలో పాస్టర్ దేవదానం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు పుట్టినరోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ఎంతో పవిత్రంగా జరుపుకుంటారన్నారు. జీసెస్ జన్మించి నేటికి 2వేల ఏళ్లు దాటిందన్నారు. కరుణామయుడు, దయామయుడుగా క్రైస్తవులను ఆదుకుంటారన్నారు. 2వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించి అగస్టస్ సిజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభా ఉన్నారో లెక్కించారన్నారు. రోమన్ సామ్రాజ్యంలో నజారీతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరిందని ఒకరోజు మేరీ గ్రాబియల్ అనే దేవధూత కలలో కనబడి ఓ మేరీ నువ్వు దైవ గ్రహం పొందావు కన్నెగానే గర్భం దాల్చి ఓ కుమారుడికి జన్మనిస్తావన్నారు. ఎలా అనగా మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహించబడును ఆయన భుజం మీద రాజ్యభారం ఉండును, ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త బలవంతుడైన దేవుడు నిత్తుడవు తండ్రి సమాధాన కర్త యగు అధిపతి అని అతనికి పేరు పెట్టారన్నారు.

## మానవాళి రక్షణకై దేవుని కృప ప్రత్యక్షమయెను..

– ఘనంగా క్రీస్తు జయంతి వేడుకలు – రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు

**ఆదోనిలీగల్, డిశంబర్25, ప్రభాతవార్త;** సర్వమానవాళి రక్షణకై దేవుని కృప ప్రత్యక్షమాయేనని ఆదోని పట్టణ మండిగిరిలో ఉన్న బాలయేసు చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు అన్నారు. క్రీస్తు జయంతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం ఘనంగా చర్చిలో సంబరాలు జరుపుకున్నారు. క్రిస్మస్ కేకులు కట్ చేసి ప్రజలందరికీ పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ కుమారుడిగా, మానవుడిగా ఈ లోకంలో జన్మించిన క్రీస్తు మహోన్నతమైన వ్యక్తి అని చెప్పారు. ఆ దేవాది దేవుడి అజ్ఞానుసారం తల్లి మరియు గర్భమున క్రీస్తు జన్మించడం ఈ లోకానికి ఒక రక్షణ, ఒక కృపావరమని ఆయన పేర్కొన్నారు. మానవాళి రక్షణకై దేవుని కృప ప్రత్యక్షమైనందున ఈ లోకంలోని సర్వమానవాళికి పాప పరిహార నిమిత్తమై క్రీస్తు సాధారణ మనిషిగా ఒక పశువుల పాకలో జన్మించడం జరిగిందన్నారు. దేవుడై ఉండి కూడా మానవులమైన మన మధ్యలో జన్మించడం ఒక గొప్ప వరమన్నారు. దేవుడు తాను భాగ్యవంతుడైయున్న కూడా మనుషుల మధ్యలో సాధారణ వ్యక్తిగా జన్మించి ఈ లోకానికి వెలుగు ప్రసాదించడం జరిగిందన్నారు. దేవుని కృప లేనిదే మానవ మనుగడ కూడా అసాధ్యమన్నారు. క్రీస్తు జన్మము ద్వారా ప్రపంచ మానవాళి అనగా సృష్టిని అంతటికి ఆయన కారకుడైనాడన్నారు. ఆధ్యాత్మిక శక్తితోనే ప్రతి వ్యక్తి తాను అనుకున్నది సాధించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్య స్త్రీలు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కృష్ణానది తీరంలో... అలవి వలలతో చేపల వేట...!?

: చేప పిల్లల్ని వదిలేది మేమే... నదిలో వేట కొనసాగించేది మాదే

: వ్యాపారం కోసం చేప పిల్లలతో లక్షల ఆదాయం నిద్రమత్తు వీడని మత్స్యశాఖ అధికారులు

: చెరువులు రిజర్వాయర్లు నదులలో చేప పిల్లల వేట అధికం





**ఆత్మకూరు డిసెంబర్ 25, ప్రభాతవార్త :** కృష్ణానది తీరంలో నేటికీ అలవి వలలతో చేపల వేట కొనసాగిస్తూనే ఉన్నారు ఒకవైపు చేపలను ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే విధంగా మత్స్యశాఖ లక్షలాది చేప పిల్లల్ని నదులు రిజర్వాయర్లు చెరువులలో ప్రభుత్వం నుంచి మత్స్య శాఖను అభివృద్ధి చేసే దిశగా మత్స్యకారులకు చేప పిల్లలను నీటిలో సాగు చేసి వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు నల్లమల అటవీ ప్రాంతం సమీపంలోని ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రవహించే కృష్ణానది తీరంలో విశాఖపట్నం కాకినాడ సముద్ర తీరానికి చెందిన కొందరు వేటగాళ్లను వలస జీవులుగా పిలుచుకొని నదిలో చేపల వేటను కొనసాగిస్తున్నారు ఈ వేటలో చేపలు వదిలిన పది రోజుల్లోపే గుడ్డును చంపేస్తూ చేపల వేట పేరుతో లక్షల ఆదాయం తీసుకుంటున్నారు ఈ వ్యాపారంలో ప్రముఖ ప్రతిపక్ష పార్టీ రాజకీయ నాయకులు మరియు అధికారులు పలువురికి వాటాలు ప్రతి నెల అందుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం ముఖ్యంగా కృష్ణ తీర ప్రాంతంలో నందికొట్కూరు శ్రీశైలం నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు కొందరు కృష్ణానదిపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు మత్స్యశాఖ ఆధ్వర్యంలో లైసెన్సులు ఇచ్చి చేపల వేటను కొనసాగించేందుకు అవకాశాలు కల్పిస్తారు అయితే నదిలో చేపలు వదిలేది మేమే... వాటినివేటాడి చంపేది మాదే... పై చేయి అంటూ కొందరు అధికారులతో కలిసి చేపల ఉత్పత్తి చెందక ముందే వేటను కొనసాగిస్తున్నారు ఏది ఏమైనప్పటికీ నిద్రపోతున్న మత్స్యశాఖ అధికారులు అలవివలలతో చేపల వేటను నిషేధిస్తారా వదిలేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం



## మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**బండిఆత్మకూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. సిఎస్ఐ, హోసన్న చర్చిలకు ఉదయం నుండి క్రిస్టియన్లు పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అర్ధరాత్రి నుండి ప్రార్థనలు ప్రారంభించి ఏసు జన్మ వృత్తాంతాన్ని తెలిపేలా భారీ ప్లెక్సీలు కలకళలాడుతున్నాయి. ఈసందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు చూపిన, నడిచిన మార్గాల్లో నడవాలని సూచించారు. సాటిమనిషికి సహాయం చేయడమే మన ముందున్న కర్తవ్యమని ప్రేమ, కరుణా, సహనం, త్యాగం గుణాలు అలవాటు చేసుకొని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని తెలిపారు. సర్వమానవాళికి శాంతిసందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మించిన రోజు ప్రపంచానికి పండుగరోజు అని పేర్కొన్నారు. క్రీస్తు మార్గంలో నడిచినవారందరికి ప్రేమపూర్వక క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని సంతజూటూరు గ్రామంలో సిఎస్ఐ, ఆర్‌సిఎం చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు, మన్నెపోగు యర్రన్న, హరి, ప్రతాప్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి రక్షణార్థమై క్రీస్తు ఉదయించెను

– రెవ. సురేష్‌బాబు



**రుద్రవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

సర్వమానవాళి రక్షణార్థమై ఏసుక్రీస్తు పశువుల పాకలో ఉదయించినాడని రుద్రవరం సిఎస్ఐ సంఘ పాస్టర్ సురేష్‌బాబు అన్నారు. క్రీస్మస్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని కోటకొండ, పెద్దకంబలూరు, పేరూరు, చిన్నకంబలూరు, ఎల్లా వత్తుల, నర్సాపురం, చందలూరు, మందలూరు, తిమ్మనపల్లి, రుద్రవరం గ్రామాల్లో చర్చిలను విద్యుత్ దీపాలతో సంఘస్థులు ముస్తాబుచేశారు. మంగళవారం అర్ధరాత్రి దాటక సంఘపెద్ద మనుష్యుల ఆధ్వర్యంలో మేళతాళాల మధ్య బానసంచాలు పేలుస్తు సిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. అనంతరం బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలలో ప్రభు బోధన, ఆరాధన, ప్రత్యేక ప్రార్థనలను ఆయా పాస్టర్లు నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో రెవ. సురేష్‌బాబు పరకటి జాన్‌లు క్రిస్మస్ విశిష్టతను వివరిస్తు లేఖనాల నెరవేర్పును ఏసుక్రీస్తు ప్రభువుల వారు ఈలోకంలో సర్వమానవాళి రక్షణార్థమై తగ్గింపు స్వభావంతో లోక రక్షకుడిగా పశువుల పాకలో జన్మించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరు ఏసుక్రీస్తు చూపిన నడిచిన మార్గాలలో సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలని సంఘస్థులకు బోధన చేశారు. క్రిస్మస్‌పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ఘనంగా నిర్వహించారు.

## వాజ్‌పేయి అందరికి ఆదర్శవాది



**కర్నూలు విద్య, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్‌పేయి అందరికి ఆదర్శమని భారతీయ జనతా పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. బుధవారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్ తన కార్యాలయంలో స్వర్గీయ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ భారత ప్రధానిగా అందరికి సుపరిపాలన అందించిన ఘనత ఆయనకు దక్కిందని కొనియాడారు. వాజ్‌పేయి అడుగుజాడల్లో భారత ప్రధాని నరేంద్రమోడి నడుస్తు ప్రపచంలో మంచి ఆదరణ గల వ్యక్తిగా పేరు ప్రతిష్టలు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో లోకేశ్వరయ్య, రామాంజనేయులు, శివయ్య శెట్టి, శ్రీనివాసులు, శ్రీనివాసుల మహేష్, పర్ల శివ, ఆయూబ్, ఖాన్, జావీద్‌లు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**పగిడ్యాల, డిసెంబరు 25, ప్రభాతవార్త :**

పగిడ్యాల మండలంలో బుధవారం క్రిస్టియన్ సోదరులు క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని నెహ్రూనగర్, వీరాపురం, మూర్వకొండ, పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, గణపురంలోని క్రిస్టియన్ సోదరులు మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం తెల్లవారుఝామువరకు శిలువను పురవీదులగుండా ఊరేగింపు చేస్తూ క్రీస్తుగీతాలను ఆలపించారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి అయాగ్రామాల్లోని చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు పరిశుద్ధుడైన ఏసుక్రీస్తు ప్రపంచమానవాళికి ఇచ్చిన సందేశం అయన మార్గాన్ని వివరించారు. క్రిస్టమస్ పర్వదినం పురష్కరించుకుని క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు

## నీటి సంఘం అధ్యక్షురాలికి సన్మానం



**చాగలమర్రి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

తెలుగుగంగ సాగునీటి సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన షజ్రారెడ్డిని నంద్యాల జిల్లా బిసిసెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజుయాదవ్, జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి వుశేన్‌వలి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర ్తలు శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ చొరవతో తెలుగుగంగ నీటి సంఘం చాగలమర్రి మండల నీటికమిటీ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం వర్గం కోసం కష్టపడిన వారందరికి మంచి గుర్తింపుతో మంచిరోజులు వస్తున్నాయన్నారు. నీటి సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన షజ్రారెడ్డి మాట్లాడుతూ తన నీటి సంఘం పరిధిలో ఏ సమస్య వచ్చినా రైతులకు ఇబ్బంది లేకుండా చుస్తామన్నారు. ఈకార్యక్రమంలో లక్ష్మీనరసింహ, ఐక్యసంఘం అధ్యక్షురాలు చల్లా మహాలక్ష్మి, బిసి సంఘం నాయకులు టైలర్ బాష, పీరయ్య, భాస్కర్‌రెడ్డి, అమీర్, చోటు, లక్ష్మీనారాయణగౌడ్, కామిశెట్టి రమేష్, సమ్మద్, వెంకటయ్య, పాల దస్తగిరి, మహేంద్రాచారి, రమణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్లేక్సిలు ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతులు తప్పనిసరి

– ఎస్ఐ వరప్రసాద్

**రుద్రవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



నూతన సంవత ్సరం మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా ఏవరైనా ప్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతులు తప్పనిసరి అని అలా చేయని వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత ్సరం సంక్రాంతి పడుగలను పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎక్కడపడితే అక్కడ ప్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయదలిస్తే సంబంధిత పంచాయితీ అధికారుల అనుమతి తీసుకొని వారు సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ప్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ అన్నారు. అలా కాకుండా ఎక్కడ పడితే అక్కడ అనుమతులు లేకుండా ప్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసిన యేడల లా అండ్ అర్డర్ సమస్యలు సృష్టిస్తే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.


## ఘనంగా మిరియాల వెంకట్రావ్ జయంతి వేడుకలు

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** కాపు, బలిజ, తెలగ, ఒంటరి తూర్పు కాపు మున్నూరు కాపు కులాలను ఐక్యపరిచి రాజకీయ చైతన్యం తీసుకువచ్చి జాతి ఎదుగుదలలో కీలకపాత్ర పోషించిన కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గియ మిరియా వెంకట్రావు 84వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని బలిజ సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ 39వ వార్డు కార్పొరేటర్ సాంబశివరావు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి మండ్లెం రవికుమార్ మాట్లాడుతూ జాతిని ఐక్యం చేసి చైతన్యపరిచిన మహానీయుడు మిరియాల వెంకట్రావ్ అపూర్వమని వారికి జాతియావత్తు సర్వదా రుణపడి ఉంటుందని కొనియాడారు. హాజరయిన సభ్యులు స్వర్గియ వెంకట్రావ్‌కు నివాళ్లు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు సింగంశెట్టి సోమశేఖర్, ఉపాధ్యక్షులు ఈశ్వర్‌కుమార్, కోశాధికారి శైలేష్, కార్యవర్గ సభ్యుడు శోభన్‌బాబు, అమర్‌నాద్, లక్ష్మీకాంత్‌రెడ్డిని అనిమిరెడ్డి, పెద్దస్వామి, సుధాకర్, రమేష్, సంజీవరెడ్డి, సుజాత, శ్రీలక్ష్మి జానకమ్మ, విజయలక్ష్మి, హేమలత, ఉమా మహేశ్వరీ, శివకుమార్, రామాంజనేయులు, కృష్ణుడు, రంగనాయకులు, భాస్కర్, రాము, శ్రీనివాసరెడ్డి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఖాకీ వనంలో.. అవినీతి మొక్కలు.!?

: ఆత్మకూరు మండలంలో రెండు వర్గాల మధ్య జరిగిన వివాదంలో రాజీ
: వేలలో చేతులు మారాయంటూ ఆరోపణలు
: అంతా నా ఇష్టం నేను చెప్పిందే న్యాయం
: రేషన్ మాఫియా దందాలో మెను అంటూ అక్రమ వసూలు
: పెండింగ్ కేసులలో భారీగా చేతులు మారుతున్న వైనం



**ఆత్మకూరు,డిసెంబర్25,ప్రభాతవార్త:** ఖాకీ వనంలో రోజు రోజుకు అవినీతి మయం మీతిమీరి పోతుందని చెప్పవచ్చు. ఏ కేసు పోలీసు స్టేషన్‌కు వచ్చిన రాజీ ఒప్పందాలు తప్ప కేసులు పెట్టే దాఖలాలు లేవు. గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు మండల పరిధిలోని రెండు గ్రామాల మధ్య జరిగిన ఓ చిన్న వివాద స్పదం కేసులో రెండు వర్గల మధ్య సర్దిచెప్పే క్రమంలో వైసిపి పార్టీకి చెందిన కీలక గ్రామ నాయకుడు కన్నుసైగలో ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలో క్రిందిస్థాయి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఆ ఉదో ్యగి దాదాపు వేల రూపాయాలు అక్రమ వసూలకు పాల్పడిన్నట్లు పట్టణంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. పోలీసులు న్యాయం చేస్తారని పోలీసు స్టేషన్‌కు వస్తే పోలీసులు మద్యవర్తులతో అక్రమ వసూలకు పాల్పడుతున్నట్లు పలువురు పిర్యాదు దారులు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఖాకీ వనంలో అవినీతి మొక్కలు అధిక మవుతున్నాయనే విమర్శలు కూడా అంతే వినిపిస్తున్నాయి. నేరాలను అరికట్టి శాంతి భద్రాతాలకు విఘాతం కలిగించకుండా రక్షణ కల్పించాల్సిన పోలీసులు అవినీతి మయంలో మునిగి తెలుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఈ స్టేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న పాతకేసులను హియరింగ్ పేరుతో మద్యవర్తి దళారులతో లక్షలో ముడుపులు మారుతున్నట్లు మరో సమాచారం. కోర్టుల చుట్టు తిరిగి అలసిపోయి చివరకు ఈ కేసు కొట్టువేసే క్రమంలో దళారులతో పిర్యాదు దారుల నుంచి కేసులు నడుపుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు మరో విషయం. అక్రమంగా రవాణ జరుగుతున్న రేషన్ మాపియా దందాలో పోలీసు స్టేషన్‌లో మెను ఇవ్వాలంటూ వేలలో ఆ చిరుదో ్యగి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి పోలీసులపై ఉన్న నమ్మకంను అవినీతి జలగాల ఫిర్యాదు దారులను బిల్లుల పేరులతో అధిక దోపిడికి పాల్పడుతూ సామన్యమైన పిర్యాదు దారునికి న్యాయం జరగడం లేదు. మా స్టేషన్ మా ఇష్టం అనే చందంగా మారిందని చెప్పవచ్చు. ప్రస్తుతం రా ష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పోలీసుల సేవలు ప్రజలకు ఎంతో ఆదర్శంగా నిలవాలయనే ఆశయానికి అవినీతి జబ్బు అధిక మవుతుందని పిర్యాదు దారులు విమర్శిస్తున్నారు. ఆ స్టేషన్‌కు రావాలంటేనే ఫిర్యాదు దారులు భయందోళనకు గురవుతున్నారు. ప్రతి కేసుకు తప్పిని సరిగ్గా ముడుపులు చెల్లించుకోక తప్పడం లేదు. ఉదహరణ ఇటివలే కాలంలో ఓ బ్యాంకులో జరిగిన లక్షల స్కామ్‌లో ఓ సిఐ స్థాయి అధికారి కేసును తారుమారు చేసేందుకు లక్షలో ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తునా ్నయి. ఈ సిఐ ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లడంతో ఆ కేసు మరో సిఐ సార్ చూస్తున్నట్లు తెలసింది. అవినీతి అక్రమాలు, ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాసే వారికి పోలీసుల అండదండలు పుష్కలంగా ఉంటే స్టేషన్‌లో వారి హవా కొనసాగుతుందనే దానికి ఇదే నిదర్శనం. కేసులు వద్దు పైసల్ ముద్దు అంటూ ఇరు వర్గాల మద ్య చిన్న ఘర ్షణ వాతవరణం నెలకొందంటే వెంటనే బిల్లు పేరుతో డబ్బులు దండుకుంటూ అవినీతి మయంగా మారిందని చెప్పవచ్చు. ఖాకీ వనంలో తులసి మొక్క లాంటి సీనియర్ పోలీసు అధికారులు రూపాయి ఆశించకుండా శాంతి భద్రతాలే లక్ష్యం అంటూ ముందుకు వెళ్తూన్న నేపధ్యంలో మరి కొందరు అదేశాఖలో అవినీతి అక్రమాలు అధికంగా చేస్తున్నట్లు సమాచారం. గత నెల రోజుల క్రితం ఆత్మకూరు మండలంలో భార్య భర్తను చంపిన హత్య కేసులో రిమాండ్‌కు వెళ్లకుండా కేసు తప్పించే ప్రయత్నంలో వేల రూపాయాలు ముడుపులు తీసుకున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. అయితే పైసల్ తీసుకోని ఆ మహిళ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. పైసల్ తీసుకున్న సరైన న్యాయం పిర్యాదు దారులకు జరగడం లేదు. ఏదైన నేరచరిత్ర ఉంది అంటే ఈ కుటుంబానికి నరకయాతన తప్పడం లేదు. ఏదిఏమైన్నప్పటికి అవినీతి మయంగా ప్రజలకు పోలీసు సేవలు అందిస్తారా లేక రాజీ ఒప్పందాలతో బిల్లుల పేరులతో అవినీతి అక్రమాలు చేస్తారా అనే విషయాని వేచి చూద్దాం.

# అండర్ 19 జాతీయ 68వ రబ్బీ పోటీలకు ఎంపిక..



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :** నిన్నటి రోజున కర్నూల్ నుండి 68వ జాతీయస్థాయి అండర్ 19 రబ్బీ పోటీలకు మన కర్నూలు జిల్లా నుంచి ముగ్గురు అమ్మాయిలు మరియు ముగ్గురు అబ్బాయిలు సెలెక్ట్ కావడం జరిగింది ఈ సందర్భంగా వారందరినీ అభినందిస్తూ పరమేశ్వర్ రెడ్డి డీఈవో కర్నూలు అభినందించారు డీఈవో ఈ సంవత్సరము దాదాపుగా జిల్లా నుంచి 20 నుంచి 30 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కారణం గర్వకారణంగా పేర్కొన్నారు ఈ కారణంగా కర్నూలు జిల్లా అని రాష్ట్రస్థాయిలో ఉన్నత స్థాయిలో నిలపాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అండర్ 19 కార్యదర్శి శ్రీ హర్షవర్ధన్ మరియు ఆర్ఐఓ గురువయ్య సెక్రటరీ పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# బాపులదొడ్డి గ్రామదేవత ఉత్సవాలు



**పెద్దకడుబూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త :** మండల పరిధిలో బాపులదొడ్డి గ్రామంలో గ్రామదేవత ఉత్సవాలను బుధవారం గ్రామస్తులు అట్టహాసంగా నిర్వహించుకున్నారు. గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించి పూర్ణకుంభాలతో మహిళలు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తమ గ్రామంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఈ గ్రామదేవతల ఉత్సవాలు నిర్వహించినట్లు గ్రామపెద్దలు తెలిపారు. దేవర సందర్భంగా యువత పలు ఆటలపోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రదీప్‌రెడ్డి,పురుషోత్తంరెడ్డి,టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి,రమాకాంత్‌రెడ్డి,బసలదొడ్డి ఈరన్న,గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ,మహదేవప్ప,టిడిపి నాయకులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్న తెలుగుదేశం పార్టీ



**హొళగుంద,డిసెంబరు 25,ప్రభాతవార్త**

సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ దూసుకుపోతుందని హొళగుంద క్లస్టర్-1 ఇంచార్జ్,ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకుంటే కార్యకర్తలకు ఏదైన ప్రమాదం జరిగితే రూ.5లక్షల ప్రమాద భీమా వస్తుందని వారి కుటుంబానికి భరోసా ఉంటుందని అన్నారు. కావున ఈ నెల చివరిలోపు సభ్యత్వ నమోదులు పూర్తి చేయాలని యూనిట్ ఇంచార్ ్జలు,బూత్ ఇంచార్ ్జలు,నాయకులు ప్రతి గ్రామంలో తిరిగి సభ్యత్వాలపై అవగాహన కల్పించి వేగవంతం చేయాలన్నారు.


# బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధితుడికి ఆర్థిక సహాయం



**బనగానపల్లెరూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర ్సన్ బీసీ ఇందిరారెడ్డి బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధితుడు షేక్ మస్తాన్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు షేక్ మస్తాన్ ప్రమాదానికి గురై గాయాలపాలవ్వడంతో తక్షణ సహాయంగా రూ.20వేలు బీసీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఇందుకు బాధితుడు మస్తాన్ మాట్లాడుతూ తాను ఆపదలో ఉన్న సమయంలో ఆదుకున్న మంత్రి బీసీ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తునన్నారు.

# క్రైస్తవ సోదరులకు అండగా ఉంటాం

:-టిడిపి యువనాయకులు రామకృష్ణారెడ్డి



**మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 25,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు అండగా ఉంటామని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న సిఎస్ఐ చర్ ్చలో నినిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు వారు ఈ లోకంలో జన్మించడంతో పాపాలనుండి మానవులను రక్షించుటకు ఆయన వచ్చినట్లు తెలిపారు.ప్రపంచలో అన్నిమతాలు,కులాల మనుష్యులు సమానమే అన్నారు.అనంతరం సంఘకాపరి జాన్‌వెస్లీ దంపతులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.సిఎస్ఐ సంఘపెద్దలు రామకృష్ణారెడ్డిని పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు జగన్నాథ్,సెక్రటరీ సురేష్,హానోకు,మేకల పౌలు,ఇశ్రాయేలు,అశోక్,జయరాజు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# యేసు పుట్టుకతో లోకములో వెలుగు కలిగెను

- చిప్పగిరిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చిప్పగిరి,డిసెంబరు 25, ప్రభాతవార్త**

క్రీస్తు పుట్టుకతో లోకంలో వెలుగు కలిగేనని పాస్టర్ జయమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో సీయోను ప్రార్థన మందిరంలో నేమకల్లు హోసన్నా ప్రార్థన మందిరంలో తదితర మందిరాల్లో ఏసుక్రీస్తు జననం గూర్చి సువార్తు తెలియజేశారు. ఏసు ఎరుషలేము పట్టణంలో జన్మించి పశువుల పాకలో చేసినట్లు తెలియజేశారు. దీంతో గొప్ప నక్షత్రము ఆకాశంలో ప్రకాశవంతమైందన్నారు. దీంతో అజ్ఞానులు నక్షత్రము వైపు ప్రయాణం చేసి,యేసుని తెలుసుకొని సాగిలపడి వెండి సాంబ్రాణితో పూజించారన్నారు. ప్రపంచంలో డిసెంబరు 25న ఏసుక్రీస్తు జననము గూర్చి అనేక గ్రామాల్లో,పట్టణాల్లో పెద్దఎత్తున క్రిస్మస్ సంబరాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులతో పాటు సంఘ పెద్దలు,సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



**హొళగుంద,డిసెంబరు 25,ప్రభాతవార్త**


భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు బుధవారం హొళగుందలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు ఏఈఎన్ ఆద్వర్యంలో జరిగాయి. ముందుగా అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద మాట్లాడుతూ వాజ్‌పేయి 1924 డిసెంబరు 25న గ్వాలియర్‌లో జన్మించారన్నారు. భారతీయ రాజకీయ నాయకుడు,రాజనీతిజ్ఞుడు,కవి,భారత ప్రధానమంత్రిగా వాజ్‌పేయి పనిచేశాడన్నారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై విజయం సాధించడం జరిగిందన్నారు. వాజ్‌పేయికి భారత ప్రభుత్వం భారతరత్న,ఉత్తమ పార్లమెంట్ ఏరియల్ అవార్డు ఇచ్చి సత్కరించిదన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ మరియు మండల కమిటీ నాయకులు,మండల వైస్ ప్రెసిడెంట్ జాటి వీరేష్,మండల ప్రధాన కార్యదర్శులు మహేష్,ఉలిగన్న,శివరాజ్,చిన్నహ్యాట బూత్ కమిటీ అధ్యక్షులు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ అభివృద్ధి సాధనకై ఉద్యమాలకు సిద్ధం..

**పత్తికొండ,డిసెంబరు 25,ప్రభాతవార్త**

నిరుద్యోగ అభివృద్ధి సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,మాజీ నాయకులు భీమలింగప్ప,తాలుక కార్యదర్శి హనుమేష్‌లు అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ చదువుల రామయ్య భవనంలో ఏఐవైఎఫ్ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఏఐవైఎఫ్ ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఎన్నికల హామీలో భాగంగా ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేస్తామని నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి కింద నెలకు రూ.3వేలు ఇస్తామని చెప్పడం జరిగిందని కానీ అధికారంలోకి వచ్చాక ఎటువంటి హామీలు నెరవేర్చలేదన్నారు. అలాగే పట్టణంలో కూడా చాలా సమస్యలు ఉన్నాయని ప్రైవేటు ఆసుపత్రుల్లో సర్టిఫికేట్ లేకపోయినా నిలువుదోపిడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని తక్షణమే పత్తికొండ పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్ష,కార్యదర్శులుగా విజయ్ దోంగ్రి,అల్తాఫ్,సహాయ కార్యదర్శులుగా నజీర్,శీను,భాష,ఉపాధ్యక్షులుగా నవీన్,సమీర్,సూరి,కోశాధికారిగా ఫైరోజ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్,శివ,రమేష్,వన్నూర్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



**దేవనకొండ,డిసెంబరు 25,ప్రభాతవార్త**

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్,కూటమి నాయకుల ఆద్వర్యంలో నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానోపాధ్యాయులు ఏ ఉచ్చురప్ప,టిడిపి మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్,బిజెపి మండల అధ్యక్షుడు బోద రవికుమార్,మాజీ సైనికులు రామాంజనేయులు,సర్పంచ్ రంగలక్ష్మి,భర్త బండ్లయ్యలు మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజ్‌పేయి 1974లో తొలిసారిగా అణుపరీక్ష జరిపిన విధానం గురించి,భారతదేశం,లాహోర్ ఒప్పందం,కార్గిల్ యుద్ధంలో భాగంగా అధీనరేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారతసైన్యం,భారత వాయుసేన సహకారంతో తిరిగి స్వాధీన పరచుకుందన్నారు. అలాగే జాతీయ రహదార్ల ప్రాజెక్టు,విదేశీ విధానం,ఆర్థిక సంస్కరణలు వంటి వాటిపై వివరించడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి కార్య క్రమంలో మండల కూటమి నాయకులు,వార్డు మెంబర్లు,స్థానిక ప్రజలు పాల్గొని వాజ్‌పేయికి ఘన నివాళులర్పించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**క్రిష్ణగిరి,డిసెంబర్25,ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.సూర్య దయోనికి పూర్వమే అన్ని చర్ ్చల ముందర రంగురంగుల రంగవల్లికలను వేశారు.చర్చిల ను రంగులతో అలంకరించారు.విద్యుద్దీపాల అలంకరణలో అత్యంత శోభయానంగా వెలి గిపోయాయి.చర్చిలకు పాల్గోన్న భక్తులకు పాస్టర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆనాడు క్రీస్తు చూపిన దర్మమార్గంలో నడవాలన్నారు.మానవుడు బైబిల్‌లో చూపిన మా ర్గంలో నడిచి మోక్షమార్గంలో చేరుకోవాలని సూచించారు.ఆనాడు ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన చివరకు శిలువ వేసిన మానవులకు ధర్మాన్ని ఉపదేశించాడు.ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరు దైవాన్ని చేరుకుంటారన్నారు.

# ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు



**చిలకలడోణ(మంత్రాలయం),డిసెంబర్ 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో మారెమ్మ దేవర ఉత ్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి.గ్రామ ప్రజలు,అమ్మవారి భక్తుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ముఖ్యంగా ఉదయంనుండే మారెమ్మ,దేవమ్మ ఆలయాల్లో ఆలయ పండితులు,పురోహితులు మంగళ హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు అమ్మవార్లకు పూర్ణకుంభాలతో ప్రత్యేక నైవేద్యాలు సమర్పి ంచి తమ మొక్కులు తీర్చుకున్నారు.తమ గ్రామాన్ని పాడిపంటలు,ఆయురారోగ్యాతో అన్నివిధాలుగా దీవించాలని గ్రామ ప్రజలు అమ్మవార్లను వేడుకున్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మంత్రాలయం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

- యూటీఎఫ్ నాయకుల పిలుపు



**ఆదోనిలీగల్, డిశంబర్25, ప్రభాతవార్త;** జనవరి 5, 6, 7, 8వ తేదీల్లో కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, పాపయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆదోని పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల ఆహ్వాన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూటీఎఫ్ ఏర్పడి ఈ సంవత్సరానికి 50 సంవత్సరాలు పూర్తి అయ్యిందన్నారు. 1974లో ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాటాలు చేసి పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే సామాజిక స్పృహలో భాగంగా వరదల సమయంలో, కరోనా సమయంలో రూ.5 కోట్లతో ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. జనవరి 5 నుంచి 8వ తేదీల్లో కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ అధ్యక్షులు జీవిత, జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా అకాడమిక్ కన్వీనర్ నరసయ్యగౌడ్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు మల్లయ్య, పెద్దయ్య, లింగన్న, నాగేంద్ర, శివకుమార్‌గౌడ్, సిద్ధప్ప, బాబు, కృష్ణుడు, రాముడు, ఆవుల బసప్ప, రాజాహుసేన్, ఈరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచశాంతి కోసం పాటుపడదాం

- ఘనంగా వెలుగోడు మండలంలో క్రిస్మస్ వేడుకలు
- రెవ.మైఖేల్ శ్యాంసుందర్



**వెలుగోడు, డిసెంబర్ 25,ప్రభాతవార్తః** వెలుగోడు మండలంలో బుధవారం మండలంలోని అయా చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్ సోదరి సోదరులు ఘనంగా నిర్వహించారు. చర్చిలను విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. వెలుగోడు పట్టణ సిఎస్ఐ చర్చిలో రెవ.మైకెల్ శ్యాంసుందర్ బైబిల్ వ్యాఖ్యాన్ని వినిపించారు. సమస్త భక్తులందరు ప్రపంచ శాంతికోసం పాటుపడాలన్నారు. అదేవిధంగా హోసన్న తదితర చర్చిల్లో పాస్టర్లచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం కులమతాలకు అతీతంగా పట్టణ ప్రజలు క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆటోవాలాల పై కొరడా.. ఝుళిపించిన ఆలూరు ఎస్ఐ

- గూడ్స్ వెహికల్‌లో పరిమితికి మించి వాహనాల్లో కూలీలను తరలిస్తున్నఆటోల పై.. భారీ జరిమానాలు విధిస్తూ కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఆలూరు ఎస్ఐ
- ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ త్వరగా కేసులను పరిష్కారం చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఎస్ఐ





**ఆలూరు రూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:** ఆలూరు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన దిలీప్ కుమార్ పరిమితికి మించి వెలుతున్న ఆటోల పై మరియు హెల్మెట్ ధరించని, లైసెన్స్ ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధిస్తూ అతి వేగంగా వెళ్లడం వల్ల జరగబోయే ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పిస్తూ అలాగే ఆలూరులో పేకాట, కర్ణాటక మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం మోపుతూ పట్టుబడిన వారి పై కేసులు నమోదు చేస్తూ అలాగే వైన్‌షాప్ యజమానులు బెల్ట్ షాప్‌లకు మద్యం సప్లయ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిస్తున్నారు. అలాగే ప్రధానంగా అరికెర రోడ్డులో ట్రాఫిక్ పై దృష్టిసారించి స్కూల్ వదిలే సమయానికి అక్కడ ట్రాఫిక్ లేకుండా కానిస్టేబుల్‌తో ట్రాఫిక్ క్లియర్ చేయిస్తూ విద్యార్థులచేత కూడా శభాష్ ఎస్ఐ అనిపించు కుంటున్నారు. అలాగే బస్టాండ్‌లో కూరగాయలు, పండ్లు అమ్మే వ్యాపారస్తులకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా క్లియర్ చేయిస్తూ వాటిని కూడా త్వరలో మార్కెట్‌కు తరలించాలని వ్యాపారస్తులకు సూచిసూ దుకాణ యజమానులకు ఇబ్బంది లేకుండా చేస్తానని హామీ ఇవ్వడంతో దుకాణదారులు కూడా చాలా ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఆలూరులో గుట్కా వ్యాపారస్తులకు కూడా కౌన్సిలింగ్ ఇస్తూ గుట్కా లాంటివి వి క్రయించారదని వ్యాపారస్తులకు సూచిస్తున్నారు. చిన్న చిన్న విషయాలకు ఘర్షణలుపడి కేసులు పెట్టేందుకు స్టేషన్‌కు వచ్చే వారికి సర్ది చెబుతూ కేసుల వల్ల డబ్బు, సమయం వృథా అవుతాయని అవగాహన కల్పిస్తు భవిష్యత్‌లో ఇలా ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలని సూచిస్తూ వారికి అవగాహన కల్పిస్తున్నారు. కేసుల నమోదు విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా తప్పుచేసిన వారి పై కేసుల నమోదు చేస్తుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన నెల వ్యవధిలోనే మండలంలో శాంతిభద్రతలను కాపాడడంలో తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ అందరిచేత మన్ననలను పొందుతూ శభాష్ అనిపించుకుంటున్నారు.

# మంత్రి గారు ఈ గుంతలను.. కాస్త చూడరూ..!



**నంద్యాల, డిశంబరు 25,ప్రభాతవార్తప్రతినిది**
జిల్లా కేంద్రమైన నంద్యాలలో రోడ్డు దుస్థితి చూస్తే చాలా బాదను కలిగిస్తుంది. సాక్షాత్తు మంత్రి నివాసముండే నంద్యాలలో రోడ్ల దుస్థితి ఇలా ఉంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఎలా ఉంటాయో మీకే అర్థము అవుతుంది ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడైతే రోడ్లు బాగాలేవని పిర్యాదు వస్తే అ నియోజక వర్గ యంయల్ఎ బాద్యత వహించాలని ప్రకటన జారీ చేశారు. మరి ఇక్కడ మంత్రి నియోజక వర్గంలో కూడా ఇలా రోడ్డు ఉంటే ఎవరికి చెప్పుకోలాలని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా నంద్యాలో యన్‌జిఒ, యస్‌బిఐ కాలనీలో రోడ్డు దుస్తితి కడు విచారకరముగా ఉంది. ప్రస్తుతము ఈ రెండు కాలనీలో జన సంచారము. అలాగే తదికముగా ఉద్యోగులు ఉండేది ఈ రెండు కాలనీలోనే అలాంటి కాలనీలో రోడ్డు దుస్థితి చూస్తే చాలా బాదేస్తుంది. దీనికి ఇది మున్సుపాల్టి కూడా మరి మున్సుపాల్టి అంటే ఎలా ఉండాలలో అందరికి తెలిసిందే రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 861 కోట్లు విడుదల చేసింది. అందులోనుండి అయిన ఈ మున్సుపాల్టిలోని రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు



# వైభవంగా నూతన ఆలయ ప్రతిష్ట వేడుకలు



**పెద్దకడుబూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త**
మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో శ్రీ బంగారమ్మ దేవి,మారెమ్మ దేవిల నూతన దేవాలయ,నూతన శిలా విగ్రహాల ప్రతిష్ట వేడుకలు బుధవారం గ్రామస్తులు వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. నూతన విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా మహిళలు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రమాకాంత్‌రెడ్డి,ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న తదితర నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి,పురుషోత్తంరెడ్డిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నాగరాజు,గాదిరెడ్డి,మునిస్వామి,టిడిపి నాయకులు అయ్యప్ప, శాంతప్ప,బసవరాజు,నాగరాజు,డీలర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న సంక్రాంతిలోగా బనగానపల్లెలో.. ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

- బనగానపల్లెను క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడమే తమ ధ్యేయం - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:** రానున్న సంక్రాంతిలోగా బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. తద్వారా బనగానపల్లె పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చుకోవడమే తమ ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే గత కొన్ని రోజుల నుంచి నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా క్యాన్సర్ కారకాలైన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులతో ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కలుగుతున్న అనర్థాలను వివరిస్తూ బీసీ ఇందిరారెడ్డి చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలన దిశగా ప్రజల్లో చైతన్యం మొదలైంది. ఈ మేరకు బీసీ ఇందిరారెడ్డి చేపట్టిన ప్లాస్టిక్ యజ్ఞానానికి మద్దతుగా కిరాణ, క్లాత్, మెడికల్, హోటల్ అసోసియేషన్లు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వాడకం పై బ్యాన్ చేస్తున్నట్లు స్వచ్ఛందంగా ప్రకటించారు. అంతేకాకుండా నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి మద్దతుగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. అదే విధంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కా ్యంప్ కార్యాలయం నందు స్థానిక మెడికల్ స్టోర్స్ యజమానులు ప్లాస్టిక్ వద్దు పర్యావరణమే ముద్దు అని మన బనగానపల్లె ప్రజల ఆరోగ్యం కాపాడుకుందాం అంటూ రూపొందించిన ప్లకార్డులను, గ్రీన్ క్యాప్‌లను బీసీ ఇందిరారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ రానున్న సంక్రాంతిలోగా అనుకున్న లక్ష్యం మేరకు బనగానపల్లెలో పూర్తిగా ప్లాస్టిక్‌ను నిర్మూలించేందుకు ప్రతిఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, హోటల్ ్ర యాజమాన్య అధ్యక్షులు సంఘం హైదర్, ది రిటైల్ మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కా శ్రావణ్, గోల్డ్ షాప్ అసోసియేషన్ అధ్య క్షులు నిజాముద్దీన్, మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బల ఫణీంద్ర, ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, క్లాత్ మర్చంట్స్ సాయిరామ్, టీచర్ నాగరాజు, హెడ్‌మాస్టర్ ప్రతాప్, జి.వి.కృష్ణ, బండారు ప్రకాష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని మిట్టపల్లె గ్రామానికి చెందిన గుండం విజయనాగేశ్వరరెడ్డి, నాగేశ్వరమ్మ దంపతుల ఆహా ్వనం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే నాగేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు బాణసంచా పేల్చి గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి వారి నూతన గృహాన్ని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం బీసీ ఇందిరారెడ్డి వారి అతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, రాయలసీమ సలాం, బొబ్బల మహేశ్వరరెడ్డి, క్లాత్‌స్టోర్ శంకరయ్య, టిఎన్‌ఆర్ రెడ్డి, బాల తిమ్మారెడ్డి, కొడుదుల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ సతీమణి

**కొలిమిగుండ్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని సాయిసదన్ కళ్యాణ మండపంలో కీ.శే.కొప్పుల మధుర వెంకటరమణ సత్య సులోచన గార్ల ప్రథమ కుమారుడు మధుల శ్రీకాంత్, సుస్మితల వివాహ వేడుకకు రా ష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, మధు, అందె రాము, శివ, ఉలువల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సూచించిన రూట్ మ్యాప్ ద్వారా సభా ప్రాంగణానికి చేరుకోవాలి



**కర్నూలు విద్య, డిసెంబర్ 25, ప్రభాతవార్తః**
కేంద్రం సూచించిన రూట్ మ్యాప్ దావరా సభ ప్రాంగణానికి చేరుకోవాలని విశ్వహిందూ పరిషత్ దక్షిణప్రాంత అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం కర్నూలు జిల్లా విస్తృత కార్యకర్తల సమావేశం నందిరెడ్డి సాయిరెడ్డి, దక్షిణప్రాంత సహకార్యదర్శి ప్రాణేష్, సహ కార్యదర్శి భానుప్రకాష్, కర్నూలు జిల్లా కన్వీనర్ హనుమంతరెడ్డి, ఈపూరి నాగరాజు, శ్రీనివాసరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు మరియు ఆదోని జిల్లాల నుండి కనీసం 30 బస్సులు, 250 కార్లు, కర్నూలు టూ విజయవాడ స్పెషల్ ట్రైన్ 1300 మంది, వ్యక్తిగత గత ట్రైన్ మరియు బస్సు ప్రయాణం చేసే ప్రతి ప్రయాణికుడికి వాహనాలకు పాస్, ఐడింటి కార్డు లేకుండా విజయవాడ బహిరంగ సమావేశంలో అనుమతి ఉండదు కనుక ప్రతి ఒక్కరు తమ వాహనాలకు ముందు, వెనుక వాహనపాస్, రెండు జెండాలు, బ్యానర్లు ఉంచేలా చుసుకోవాలి.దక్షిణాద్ర రాయలసీమ ప్రాంతాల వరకు కేటాయించిన పార్కింగ్ ప్లేసులకు త్వరగా చేసుకొని సభను దిగ్విజయంగా పూర్తిచేసుకోవాలి. ప్రయాణికులు తమ వాహనానికి వాహన పాసులు, ఐడింటి కార్డు, ఈపూరి నాగరాజు ప్రముఖ్‌ను సంప్రదించాలని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో మారెమ్మ దేవర ఉత్సవాలు



**ఆలూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త**
పట్టణంలోని ఎస్‌సి కాలనీలో శ్రీ మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాలు బుధవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మూడేళ్లకు ఒకసారి జరిగే దేవర ఉత్సవాలు మంగళవారం రాత్రి నుండే ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మారెమ్మ అవ్వను దర్శించుకున్నారు. ఈ ఉత్సవాల్లో మాజీ సర్పంచ్ రుక్మిణి,టిడిపి నాయకులు రఘు, ప్రసాద్‌రెడ్డి, అట్టేకల్ జగన్‌మోహన్‌బాబు,హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, నరసప్ప, త్యాగయ్య,గోవింద్,హనుమప్ప,మసాల జగన్,ఉలిగప్ప,మాజీ ఎంపిటిసి కిషోర్,ఈరప్ప పాల్గొన్నారు.

# సిబెళగల్‌లో ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**సిబెళగల్, డిసెంబర్25, ప్రభాతవార్త:**



సిబెళగల్ పట్టణంలో బుధవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించు కున్నారు. తెల్లవారుజామునే క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి అందంగా అలంకరించిన చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ రేవరెండ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీస్తుని గురించి, క్రీస్తు పుట్టుక గురించి వివరించారు. అలాగే క్రైస్తవ సోదరులు శాంతి, సమాధానం, ప్రేమ, భక్తిశ్రద్ధలతో మెలగాలని, బైబిల్ వాఖ్యనుసారం జీవించాలని ఆయన క్రైస్తవులకు బోధించారు. ప్రతి క్రైస్తవ సోదరుడు ఇతరుల పట్ల దయ, ప్రేమ కలిగి ఉండి ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడుచుకుని జీవితంలో ముందుకు సాగాలని ఆయన బోధించారు. ఈ కార్యక్రమంలో పాలెం పెద్దలు, సంఘం పెద్దలు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌-చార్జీల పెంపు పై నిరసన కార్యక్రమం

**కొలిమిగుండ్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:** విద్యుత్ చార్జీల పెంపు పై ఈనెల 27వ తేదిన నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27వ తేది శుక్రవారం ఉదయం 9గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిల ఆధ్వర్యంలో రా ష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నుండి ర్యాలీగా పోలీస్‌స్టేషన్ మీదుగా విద్యుత్ ఆఫీస్ వరకు వెళ్లి విద్యుత్ ఏడీఈకి వినతిపత్రం అందించిన తరువాత పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా సభను ఏర్పాటు చేస్తున ్నట్లు ఆయన తెలిపారు. కావునా ఈ కార్యక్రమానికి కొలిమిగుండ్ల మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా సభ్యులు అందరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబటి గురివిరెడ్డి కోరారు.

# సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



- తెదేపా యువ నాయకులు కురుకుంద గోవర్ధన్

**ఆలూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కురుకుంద గ్రామ తెదేపా యువ నాయకులు కురుకుంద గోవర్ధన్,లక్ష్మన్నలు అన్నారు. బుధవారం ఆలూరు మండల పరిధిలోని కురుకుంద గ్రామంలోని ఎస్‌సి,బిసి కాలనీల్లో ఎన్నో ఏళ్ల నుండి సిసిరోడ్డు లేక గత ప్రభుత్వంలో రాజకీయ నాయకులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాలనీలో సిసిరోడ్డు వేయించడం జరిగిందన్నారు. దీంతో కాలనీవాసులు వీరభద్రగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తిమ్మప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన క్యారీ బ్యాగ్‌లను.. ఆవిష్కరించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని స్థానిక హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు సంఘం హైదర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులతో కలిసి బుధవారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి చేతుల మీదుగా నూతన క్యారీ బ్యాగ్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో అంతమొందించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆమె సూచించారు. తద్వారా భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించివారమవుతామని ఆమె పేర్కొన్నారు. దీనికి సహకరించిన హోటల్ అసోసియేషన్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ అసోసియేషన్ సెక్రటరీ సముద్రాల శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, వేణు, శంకర్‌నాయక్, గౌస్, ప్రభాకర్, హసన్ అలీ, అలీ ఉసేన్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# హిజ్రాల ప్రేమలో కొడుకు.. భరించలేక తల్లిదండ్రులు అత్మహత్య..!

**నంద్యాల, డిశంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి :**
నవమాసాలు మోసి జన్మనిచ్చి పెంచి పోషించి విద్య బుద్దులు నేర్చుకుని కొడుకు ప్రయోజకుడు అయితే చూడాలని ప్రతి తల్లిదండ్రులు అశ పడతారు. కొడుకు ఇంజనీరింగు చేస్తు ఉంటే మురిసి పోయిన అ తల్లిదండ్రులకు కుమారుడు మద్యలో అ చదువు మాని ఇంటి వద్ద ఉండి అటో నడుపు కుంటు ఉంటే సరేలే అనుకున్నా తల్లిదండ్రుల అశ నిరాశను చేస్తు ఏ కంగా ఇక హిజ్రా ప్రేమలో పడటముతో భరించ లేక తల్లిదండ్రి గడ్డి మందు త్రాగి అత్మహత్య చేసుకున్న సంఘటన నంద్యాల పట్టణంలోని యస్‌బిఐ కాలనీలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలోకి వెల్లితే నంద్యాల పట్టణంలోని



యస్‌బిఐ కాలనీలో సుబ్బరాయుడు దంపతులు నివాసముంటున్నారు. వారికి సుదీరు అనుకుమారుడు ఉండగా అతనిని ఇంజనీరింగు చదివిస్తుండగా చదువలేని మద్యలో మాని వేశారు.. ఇటీవల అటో నడుపుతు జీవనము సాగిస్తున్నాడు సునీల్ అటో నడుపుతునే హిజ్రాల వెంట పడి తిరుగు వారి ప్రేమ పడ్డారు. అందులో బాగంగా గత నాల్గు రోజులు క్రితము ఇక హిజ్రాను వారు నడిపుతుప్న షాపు వద్దకు తీసుకురావడముతో తల్లిదండ్రి మందలించారు. దీనితో చెచ్చి పోయినఅ హిజ్రా అసభ్యకరముగా వారికి చూపించడము జరిగింది. దీనితో దీనితో టూటౌన్ పోలీసపోలీసులకు పిర్యాదు చేశారు కాని వారు పట్టించుకోలేదు. దీనితోమనస్థాపన చెందిన తల్లిదండ్రులు మనస్థాపము చెంది ఇంటిలో ఉన్న క్రిమిసంహారిక గడ్డి మందు తాగి అత్మహత్య చేసుకున్నారు. దీనితో వారికి కర్నూలు అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుదవారము ఉదయము మృతి చెందారు.నంద్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.